ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 68 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 18 జూన్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



### కాంగ్రెస్ వల్లే
## మతతత్వ శక్తులు బలపడ్డాయి!

హైదరాబాద్,జూన్ 17(ప్రభాత ఉదయం):కాంగ్రెస్ పార్టీ అనుసరించే రెండు నాలుకల ధోరణి వల్లే దేశంలో మతతత్వ శక్తులు బలప డ్డాయి.అలాంటి శక్తులను అణచివేయడం మానేసి,వాటికి వ్యతిరేఖంగా గళమెత్తిన వారినే బలహీనపరించింది. కాబట్టి కాంగ్రెస్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీఎస్పీ అధినేత్రి మాయావతి తెలిపారు.

### గద్వాల కోటలో గులాబీ గూడు
# ఖాళీ అవుతుందా?

**మూసుకుపోతున్న కారు దోర్లు... విస్తరిస్తున్న హస్తం**
**ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి కారు దిగుతున్నారని వస్తున్న కథనాలు నిజమేనా?**
**నిజమైతేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం అంటున్న రాజకీయ విశ్లేషకులు**
**పార్టీలకన్నా ప్రజా శ్రేయస్సే ముఖ్యంగా సాగాలంటున్న స్థానికులు**
**రాజకీయాలలో వర్గాల కన్నా నియోజకవర్గ అభివృద్ధే మిన్న**






గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 17(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలంకంగా పనిచేసిన పార్టీ, రాష్ట్రాన్ని పది ఏళ్ళు పాలించిన పార్టీ బిఆర్ఎస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం ఛేజిక్కించుకోకపోవడంతో పాటు 2024 ఎంపి ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానాలకు పోటీచేయగా ఒక్కసీటు కూడా గెలవక పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా కొందరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారని సమాచారం. ఇప్పటికే కొందరు పార్టీ వీడగా మరికొంత మంది ఎమ్మెల్యేలు, నాయకులు కూడా పార్టీ వీడేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తుంది. రాష్ట్రంలో బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్ష పదవి, వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానాలలో కూడా వ్యక్తులు మారుతున్నారని సంకేతాలు వస్తుండడంతో పార్టీ అదినాయకుడే తన స్థానానికి మార్పు కోరుకుంటున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండడంతో నిజమేనేమో అని కొందరు ముఖ్య నేతలు అధికారంలో వున్న పార్టీలలోకి మారుతున్నట్లు కథనాలు వస్తున్నాయి. అందులోభాగంగానే గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కూడా పార్టీ మారుతున్నట్లు వస్తున్న కథనాలతో గద్వాల కోటలో గులాబీ గూడు ఖాళీ అవుతుందని పలువురు చర్చికుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూడా పలువురు నేతలు కారు దిగుతుండడంతో పలు నియోజక వర్గాలలో కారు డోర్లు మూతపడ్డాయ్యని, హస్తం పార్టీ విస్తరించి పోతున్నట్లు సమాచారం. గద్వాల ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న కథనాలు నిజమైతే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని పలువురు రాజకీయ విశ్లేశకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ పార్టీలకన్నా ప్రజా శ్రేయస్సే ముక్యంగా ముందుకు సాగాలని సూచిస్తున్నారు. రాజకీయాలలో వర్గాలు సహజమే అని వాటిని పక్కనపెట్టి నియోజవర్గ అభివృద్దే ద్యేయంగా పనిచేయాలని కోరుచున్నారు. గద్వాల ఎమ్మెల్యే పార్టీ మార్పు మంచికోసమే అని

..మిగతా 2లో

### తెలంగాణలో
# ఐపీఎస్‌ల బదిలీ



హైదరాబాద్,జూన్ 17 (ప్రభాత ఉదయం):తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 28 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం అన్ని శాఖల్లో పెద్ద ఎత్తున బదిలీలు ఉ ంటాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో రెండు రోజుల క్రితం ఐఏఎస్ ఆఫీసర్ల బదిలీలు అయ్యాయి.కాగా తాజాగా ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.రాబోయే రెండు మూడు రోజుల్లో రెవెన్యూ,పోలీస్ తో పాటు మరిన్ని శాఖలో బదిలీలు జరిగే అవకాశాలున్నాయి.జగిత్యాల ఎస్పీగా అశోక్ కుమార్ నియామకం,సూర్యాపేట ఎస్పీగా సన్‌ప్రీత్ సింగ్,గద్వాల ఎస్పీగా శ్రీనివాసరావు,మేడ్చల్ డీసీపీగా కోటిరెడ్డి,ఆదిలాబాద్ పీటీసీ ఎస్పీగా నితికాపంత్,సికింద్రాబాద్ రైల్వే ఎస్పీగా చందనా దీప్తి,సీఐడీ ఎస్పీగా విశ్వజిత్,సెంట్రల్ జోన్ డీసీపీగా షేక్ సలీమా,నార్త్ జోన్ డీసీపీగా రష్మీ పెరుమాళ్,ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సాయి చైతన్య,హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్ హగ్డే,కొమరంభీం ఆసీఫాబాద్ ఎస్పీగా డీ.వీ శ్రీనివాసరావు,మహబూబ్‌నగర్ ఎస్పీగా జానకి ధరావత్,బాలానగర్ డీసీపీగా సురేష్,సైబర్ సెక్యూరిటీ ఎస్పీగా హర్షవర్ధన్,డిచ్‌పల్లి పోలీస్ కమాండెంట్‌గా రోహిణి ప్రియదర్శిని,వికారాబాద్ ఎస్పీగా నారాయణరెడ్డి,శంషాబాద్ డీసీపీగా రాజేష్ లు ఉన్నారు.

### నడిగడ్డితండా హత్యాచార బాధిత కుటుంబాన్ని
## పరామర్శించిన మంత్రి సీతక్క



మహబూబాబాద్,జూన్ 17 (ప్రభాత ఉదయం):నడిగడ్డతండాలో హత్యాచారానికి గురైన బాలిక కుటుంబాన్ని మంత్రి సీతక్క పరామర్శించారు.మరిపెడ మండలం ఎల్లంపేటలోని బాధిత గిరిజన కుటుంబాన్ని మంత్రి సీతక్క స్వయంగా వెళ్లి ఓదార్చారు.జూన్ 7న మియాపూర్ నడిగడ్డతండాలో బాలికపై హత్యాచారం ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించడం,దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే.దీంతో తాజాగా మంత్రి సీతక్క బాధితుల స్వగ్రామానికి వెళ్లి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...బాలికలు,మహిళలపై అత్యాచారాలు, హత్యలకు గంజాయి,డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలే ప్రధాన కారణం.తెలంగాణలో గంజాయి,డ్రగ్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఉక్కుపాదం మోపుతున్నారు.అత్యాచారాలు,హత్యాచారాలకు పాల్పడే నిందితులు ఎవరైనా,ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదు.ఈ విషయంలో పోలీసులకు సీఎం పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు.బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది. వారికి ప్రభుత్వం తరఫున అందాల్సిన లబ్ధిని అందిస్తాం" అని చెప్పారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం
### కుప్పకూలిన 200 ఏళ్లనాటి చెట్టు



హైదరాబాద్,జూన్ 17(ప్రభాత ఉదయం):హైదరాబాద్లో గాలిదుమారం అతలాకుతలం చేసింది. టోలిచౌకి, గోల్కొండ ప్రాంతాల్లో ఈదురుగాలులతో వర్షం కురవడంతో ఎండీ లైన్స్లో భారీ వృక్షం నేలకొరిగింది.200 ఏళ్ల నాటి చెట్టు కుప్పకూలినట్లు స్థానికులు తెలిపారు.ఈ ఘటనలో చెట్టు కింద ఉన్న వ్యక్తికి గాయాలు అవగా..మరో నాలుగు బైక్లు ధ్వంసం అయ్యాయి.రంగంలోకి దిగిన టిఆర్ఎస్ సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు.



### ఉపాధి హామీ పనికి వెళ్లిన
# ఐఆర్ఎస్ అధికారి
### కూలీలతో కలిసి ఏం చేశారంటే..

హైదరాబాద్,జూన్ 17 (ప్రభాత ఉదయం): సాధారణంగా దినసరి కూలీలు..ఉద్యోగం లేకుండా గ్రామాల్లో ఖాళీగా ఉండే వ్యక్తులు ఉపాధి హామీ పనికి వెళ్తారనేది మనందరికీ తెలుసు.అందుకే దీనిని కరువు పని అని కూడా అంటారు.ప్రజలు కరువులో ఉన్నప్పుడు ప్రభుత్వం ఉపాధి కల్పిస్తోంది.అయితే తెలంగాణలోని సూర్యపేట జిల్లాలోని ఓ గ్రామంలో ఉపాధి హామీ పనిలో ఓ ఐఆర్ఎస్ అధికారి ప్రత్యక్షమయ్యారు.ఐఆర్ఎస్ అధికారి ఉపాధి హామీ

..మిగతా 2లో

### అన్ని వసతులతో ప్రారంభానికి సిద్ధమైన
## గద్వాల వైద్య కళాశాల
**త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గద్వాల ప్రభుత్వ వైద్య కళాశాల త్వరలో ప్రారంభం**

గద్వాల,జూన్ 17 (ప్రభాత ఉదయం): అన్ని వసతులతో గద్వాల వైద్య కళాశాల నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధమైంది.గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలని లక్ష్యంతో గత కెసిఆర్ ప్రభుత్వం జిల్లాకు ఒక వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని కృత నిక్షయంతో వైద్య కళాశాలలను ఏర్పాటు చేసింది. గద్వాల వైద్య కళాశాల అన్ని వసతులు ఏర్పాట్లు పూర్తి చేసి అధికారులు ప్రారంభానికి ఏర్పాటు చేస్తున్నారు. త్వరలో వైద్య కళాశాలను తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అతిత్వరలో ప్రారంభించనున్నారని అధికారులు తెలిపారు.ఈ ఏడాది విద్యా సంవత్సరం నుంచే 80 సీట్లతో ప్రారంభించడం జరుగుతుందని వైద్యులు తెలిపారు.




ప్రారంభానికి సిద్ధంగా ఉన్న గద్వాల వైద్య కళాశాల భవనం

## బెంగాల్లో ఆగివున్న రైలును ఢీకొన్న గూడ్స్

2

**కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌కు తీవ్ర ప్రమాదం**
**మూడు బోగీలు ధ్వంసం..15 మంది మృతి**
**సహాయక చర్యలకు ఆదేశించిన సిఎం మమతా, కేంద్రమంత్రి వైష్ణవి అశ్విన్**

## రెండు లక్షల రుణమాఫీకి నిబంధనలు ఖరారు



**రైతు పాస్ బుక్కులు,రేషన్ కార్డులు తప్పనిసరి**
**రూ.2 లక్షల పంట రుణాల మాఫీపై కసరత్తు చేస్తున్న ప్రభుత్వం**
**పంద్రాగస్టులోపు రుణమాఫీ అమలుకు విధివిధానాలు ఖరారు చేయడంలో నిమగ్నమైనరాష్ట్ర ప్రభుత్వం.**

హైదరాబాద్,జూన్ 17 (ప్రభాత ఉదయం): రైతు 2 లక్షల రుణమాఫీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు ఖరారు చేసినట్లు తెలిసింది.భూమి పట్టాదారు పాస్‌బుక్‌లు,రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకుని అవి ఉన్న వారికే రుణమాఫీ అమలు చేసేలా తాజాగా ఓ ప్రతిపాదనను అధికారులు ప్రభుత్వానికి సూచించినట్లు సమాచారం. ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆదాయపన్ను

..మిగతా 2లో

# మోదీ మెచ్చుకుని డిఆర్డిఓలో ఉద్యోగం ఇప్పించిన ఈ బాలుడు ఎవరో తెలుసా?

హైదరాబాద్,జూన్ 17 (ప్రభాత ఉదయం):చదువుకు పేదరికం అడ్డు రాగానే రీతిలో ఓ నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడికి డిఆర్డిఓలో దేశ ప్రధాని ఉద్యోగం ఇవ్వడం దేశానికి గర్వకారణం అని పలువురు ప్రశంసిస్తున్నారు.ఇతని పేరు ప్రతాప్,వయస్సు కేవలం 21 ఏళ్ళు..కర్ణాటక మైసూరు సమీపంలోని కాడైకుడి స్వంత గ్రామం..తండ్రి ఒక సాధారణ రైతు కూలీ..రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి.ఇతను చిన్నప్పటి నుంచి క్లాసులో ఫస్ట్,కానీ పూట గడవని పరిస్థితి.స్కూలు సెలవు రోజుల్లో చిన్న చిన్న పనులకు వెళ్ళి,వచ్చిన 100-150 డబ్బులతో సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్‌కు వెళ్ళి ఐ ఎస్ ఆర్ ఓ, నాసా,బోయింగ్,రూల్స్,రో వైస్,హెూయిటీజర్ ఇతర గురించి సోధించే వాడు,అక్కడి సైంటిస్టులకు ఈ-మెయిళ్ళు పంపేవాడు.రిప్లై మాత్రం వచ్చేది కాదు,అయినా నిరాశ చెందక ప్రయత్నం విరమించలేదు. ఎలక్ట్రానిక్స్ అంటే అతనికి ఎనలేని ప్రేమ,ఇంజనీరింగ్,ఇన్,ఎలక్ట్రానిక్స్ చేయాలని అతని కల,కానీ పేదరికం కారణంగా బీఎస్సీ (ఫిజిక్స్) కోర్సులో చేరవలసివచ్చింది.అయినా నిరాశపడలేదు.హాస్టల్ ఫీజు చెల్లించలేకపోవడంతో బయటకు తోసేశారు.బస్టాపుల్లో ఉండి,పబ్లిక్ టాయిలెట్లలో పనిచేసి,ఒక మిత్రుడు కొద్దిగా ధన సహాయం చేయడంతో సి ప్లస్ ప్లస్,జావా, పైథాన్ వగైరా నేర్చుకున్నాడు..మిత్రుల నుంచి ఆఫీసుల నుంచి ఈ-డబ్ల్యూఏఎస్ టిఈ రూపంలో కీ బోర్డులు, మౌస్‌లూ,మదర్ బోర్డులు తదితర కంప్యూటర్ సామాన్లు సేకరించి వాటిపై పరిశోధన చేసేవాడు.మైసూరులోని ఎలక్ట్రానిక్ కంపెనీల వద్దకు వెళ్ళి ఈ-డబ్ల్యూఏఎస్ టిఈ రూపంలో వస్తువులను సేకరించి ఒక డ్రోన్ తయారుచేయాలని ప్రయత్నాలు ప్రారంభించాడు.పగలు చదువు, పనులు, రాత్రి ఆవిధంగా ప్రయోగాలు చేస్తుండేవాడు.ఈవిధంగా సుమారు ఓ 80 ప్రయత్నాల తరువాత అతను తయారు చేసిన డ్రోన్ గాల్లోకి ఎగిరింది.ఈ సందర్భంలో అతను ఓ గంటసేపు ఆనందంతో వెక్కి వెక్కి ఏడ్చాడట..డ్రోన్ సక్సెస్ విషయం తెలియడంతో అతను మిత్రుల మధ్య హీరో అయిపోయాడు.అతని వద్ద ఇంకా చాలా డ్రోన్ మోడల్ ప్లాన్‌లు ఉన్నాయి.ఇంతలో ఢిల్లీలో డ్రోన్ కాంపిటీషన్స్ జరుగబోతున్నాయన్న వార్త తెలిసింది.దానితో కూలి పనులకు వెళ్ళి ఓ 2000 కూడబెట్టుకుని ఢిల్లీకి జనరల్ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణం కట్టాడు.ఆ కాంపిటిషన్‌లో 2వ ప్రైజ్ వచ్చింది.అంతేకాకుండా జపాన్ వెళ్ళి ప్రపంచ డ్రోన్ కాంపిటిషన్‌లో పాల్గొనే అవకాశం కూడా అక్కడ లభించింది.ఆ ఆనందంతో మళ్ళీ ఓ గంట వెక్కి వెక్కి ఏడ్చాడు.జపాన్‌కు పోవడం లక్షలతో కూడుకున్న వ్యవహారం.అంతేకాకుండా ఎవరో ఒకరి రెఫరెన్స్ తప్పనిసరి.చైన్నైలోని ఒక ఇంజనీరింగ్ కాలేజి ప్రొఫెసర్ రెఫరెన్స్ ఇచ్చేలా ఒక మిత్రుడు సహాయం చేశాడు.విమాన టికెట్లకు మైసూరు లోని ఒక దాత ముందుకు వచ్చాడు.ఇతర ఖర్చుల కోసం తన తల్లి తన మంగళసూత్రాన్ని,కమ్మలు అమ్మగా వచ్చిన 60,000 ఇచ్చింది.బెంగుళూరు కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం ఎక్కి టోక్యోలో దిగాడు.బుల్లెట్ ట్రైన్ ఎక్కే స్తోమత లేదు, సాధారణ రైల్లో 16 స్టేషన్లలో రైళ్ళు మారి చివరి స్టేషన్లో దిగాడు.అక్కడి నుంచి మరో 8 కి.మీ లగేజీ మోసుకుంటూ నడిచివెళ్ళి చివరకు గమ్యం చేరాడు.అక్కడ మొత్తం హైఫై పీపుల్ ఉన్నారు.అత్యంత సోఫెస్టికేటెడ్ డ్రోన్స్ వచ్చి ఉన్నాయి.కాంపిటిషన్‌లో పార్టిసిపేషన్ చేసేవాళ్ళు బెంజ్,రోల్స్‌రాయిస్ కార్లలో వచ్చి ఉన్నారు.అర్జునునికి చెట్టు కనపడలేదు,పక్షి కనపడలేదు,పక్షికన్ను మాత్రమే కనపడింది.అలాగే మన ప్రతాప్‌కు కూడా ఇవేవీ పట్టించుకోకుండా తన మనస్సు తన డ్రోన్ మోడల్‌పైనే ఉంది.తన మోడల్స్ వారికి సమర్పించి,డ్రోన్ పనితీరు చూపించాడు.వారు రిజల్ట్స్ ఫేజ్డ్ మ్యానర్‌లో అనౌన్స్ చేయడానికి సమయం పడుతుంది వెయిట్ చేయమన్నారు.మొత్తం 127 దేశాల నుంచి ప్రతినిధులు ఆ కాంపిటిషన్‌లో పాల్గొన్నారు.రిజల్ట్స్ డిక్లేర్ చేయడం ప్రారంభించారు.ప్రతాప్ పేరు ఏ రౌండ్లోనూ వినపడలేదు. నిరాశకు గురయ్యాడు,తన మోడల్ అసలు క్వాలిఫై కాలేదేమోనని బాధపడుతూ అశ్రునయనాలతో మెల్లగా లేచి వచ్చేస్తున్నాడు.ఇంతలోనే 3వ ప్రైజ్ అనౌన్స్ చేశారు.అది ఫ్రాన్స్‌కు వెళ్ళింది..తరువాత 2వ ప్రైజ్ అనౌన్స్ చేశారు.అది అమెరికాకు వెళ్ళింది.అప్పటికి మన ప్రతాప్ నిరాశతో తిరిగి వచ్చేస్తూ ఆ ప్రాంగణం గేటు దగ్గరకు చేరుకున్నాడు. ఇంతలో చివరి అనౌన్స్‌మెంట్ వినిపించింది. ప్లీజ్ వెల్కమ్ ప్రతాప్ ఫస్ట్ ప్రైస్ ఇండియా" అని.అంతే,లగేజీ అక్కడే వదిలేశాడు, కింద పడిపోయాడు, బిగ్గరగా ఏడ్చేశాడు,తన తల్లిదండ్రులు, గురువులు, మిత్రులు,ధన సహాయం చేసిన దాతల పేర్లను ఉచ్చరిస్తూ పోడియం వద్దకు చేరుకున్నాడు.రెండవ స్థానంలో ఉన్న అమెరికా ఫ్లాగ్ దిగిపోతూ,మొదటి స్థానం సంపాదించిన భారత్ ఫ్లాగ్ పైకి పోతూ ఉన్నది.ఇటు కాళ్ళూ చేతులూ వణికిపోతూ చెమటలు పట్టిన బట్టలతో ప్రతాప్ స్టేజ్ పైకి చేరుకున్నాడు.మొదటి ప్రైజ్ తోపాటు 10,000



డాలర్లు అతనికి బహుమతిగా అందాయి.(సమారు 7 లక్షల రూపాయలు)3వ బహుమతి వచ్చిన ఫ్రాన్స్ వాళ్ళు అక్కడే అతనిని సంప్రదించారు."నీకు నెలకు 16 లక్షల జీతం ఇస్తాం,ప్యారిస్‌లో ప్లాటు,2.5 కోట్ల విలువైన కారు ఇస్తాం.ఇటు నుంచి ఇటే మా దేశానికి వచ్చేయ్ అన్నారు."నేను డబ్బు కోసం ఇదంతా చేయలేదు నా మాతృభూమికి సేవచేయడమే నా సంకల్పం." అని వారికి కృతజ్ఞతలు తెలిపి స్వదేశం చేరుకున్నాడు.ఈవిషయం స్థానిక బిజెపి ఎమ్మెల్యే, పార్లమెంట్ సభ్యులకు తెలిసింది.వారు అతని ఇంటికెళ్ళి అభినందించి,ఆ బాలునికి ప్రధానమంత్రి మోదీజీతో అపాయింట్‌మెంట్ ఇప్పించారు. మోదీజీ అతనిని అభినందించి డిఆర్డిఓకు రెఫర్ చేశారు.ఇప్పుడు అతను డిఆర్డిఓలో డ్రోన్ విభాగంలో సైంటిస్టుగా నియమితులయ్యారు.నెలకు 28 రోజులు విదేశాలు తిరుగుతూ డిఆర్డిఓకు డ్రోన్ సరఫరా ఆర్డర్లు తీసుకువస్తున్నాడు."శ్రమనీ ఆయుధం అయితే,విజయం నీ బానిస అవుతుంది.అన్న భారతీయ నానుడికి ప్రత్యక్ష నిదర్శనం మన యంగ్ సైంటిస్ట్ ప్రతాప్.



ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

# ఈసారి ఖైరతాబాద్ మహా గణపతి ఎత్తు 70 అడుగులు

### ఖైరతాబాద్ మహా గణపతి విగ్రహ కర్రపూజ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే దానం నాగేందర్

హైదరాబాద్,జూన్ 17 (ప్రభాత ఉదయం):ఖైరతాబాద్ మహా గణపతి విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.ఈ మేరకు కర్రపూజ నిర్వహించారు.ఈసారి 70 అడుగుల వినాయకుడి మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు.కర్రపూజ పూర్తయిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు."ఖైరతాబాద్‌లో పర్యావరణహిత విగ్రహం ఏర్పాటు చేస్తాం. సంప్రదాయం ప్రకారం కర్రపూజ చేసి విగ్రహం ఏర్పాటు ప్రారంభించాం.గతంలో కంటే మెరుగ్గా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.ఆ మేరకు అన్ని విభాగాలను సమాయత్తం చేస్తున్నాం.రాబోయే రెండుమూడు రోజుల్లో ఉత్సవ కమిటీలతో సమావేశమై చర్చిస్తాం.వచ్చిన ప్రతి భక్తుడికి ప్రసాదం ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం" నాగేందర్ వివరించారు.

# రెండు లక్షల రుణమాఫీకి నిబంధనలు ఖరారు

మొదటి పేజీ తరువాయి...

చెల్లించే వారు,ఉద్యోగులను దీని నుంచి మినహాయించాలని మంత్రిమండలి సమావేశ ఎజెండాలో ప్రతిపాదించినట్లు తెలిసింది.పంట రుణాల మాఫీపై ఈ వారంలో సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.దీనికి సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశించడంతో వ్యవసాయాధికారులు రూ.2 లక్షల వరకు రుణాలు తీసుకున్న వారి జాబితాను బ్యాంకుల నుంచి తెప్పిస్తున్నారు.మరో రెండు,మూడు రోజుల్లో ఈ జాబితా అధికారులకు చేరనుంది.ఈలోపు రుణమాఫీని ఎవరెవరికి అమలు చేయాలనే దానిపై వ్యవసాయశాఖ వివిధ ప్రామాణికాల ప్రాతిపదికన విస్తృతస్థాయిలో అధ్యయనం చేస్తోందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.



పార్టీ నియామక పత్రం అందజేస్తున్న శేరి సతీష్ రెడ్డి

# కాంగ్రెస్ పార్టీ కష్టపడి పనిచేసిన వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

కూకట్‌పల్లి, జూన్ 17 (ప్రభాత ఉదయం) కాంగ్రెస్ పార్టీ యువతకు, బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లో యువతను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి పార్టీ కోసం కష్ట పడుతున యువకులకు మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సహకారంతో కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కండి శ్రావణ్ తో చర్చించి నియోజకవర్గం స్థాయి డివిజన్ నూతన కమిటీలు వేశారు. ఈ మేరకు నియోజకవర్గం యువజన ప్రధాన కార్యదర్శులుగా జేరిపటి రాజు, ఎండీ రావుఫ్, యువజన కార్యదర్శిగా వినయ్ గౌడ్, యువజన సహాయ కార్యదర్శి గా హరి, ఫతేనగర్ డివిజన్ యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేశ్ లను నూతనంగా నియమించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడుతున్న వారికి కాంగ్రెస్ పార్టీ లో యువతకు అవకాశాలు కల్పిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న యువతకు కాంగ్రెస్ పార్టీ ఆదరిస్తుందని తెలిపారు. అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ యువతకు అండగా ఉంటుదని వారు గుర్తు చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలో మరి కొందరిని గుర్తించి రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ, మైఖేల్, ఫణీంద్ర, మహిళా నాయకురాలు రజిత, జోజమ్మ, కుమ్ము బాబు, లోగి రాజు, బాలానగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన కుమార్, సోనూ, రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనికి వెళ్లిన ఐఆర్‌ఎస్ అధికారి

## కూలీలతో కలిసి ఏం చేశారంటే..

మొదటి పేజీ తరువాయి...

పనికి వెళ్లడం ఏమిటని ఆశ్చర్యపోతున్నారా..ఆయన చూసి రావడానికి పోలేదు. కూలీలతో కలిసి పని చేయడానికే వెళ్లారు.ఓ ఉన్నతాధికారి ఉపాధి హామీ పనులకు వెళ్లడం ఏమిటనే అనుమానం నివృత్తి కావాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.సామాన్య కుటుంబం నుంచి..ఉమ్మడి నల్గొండ జిల్లాలోని హుజూర్‌నగర్‌కు చెందిన సందీప్ బాగ ఐఆర్‌ఎస్ అధికారిగా..బెంగళూరు సౌత్ సెంట్రల్ ట్యాక్స్ కమిషనరేట్‌లోని జీఎస్టీ ఇన్వెస్టిగేషన్ వింగ్ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు.తన రోజువారీ పనిలో ఆయన బిజీగా ఉంటుంటారు.బెంగళూరులోని క్వీన్స్ రోడ్‌లోని సెంట్రల్ రెవెన్యూ బిల్డింగ్‌లోని 5వ అంతస్తులో ఆయన తన విధులు నిర్వర్తిస్తారు.సాధారణంగా పన్ను ఎగవేతకు సంబంధించిన కేసులను ఆయన డీల్ చేస్తుంటారు.ఉద్దేశపూర్వకంగా పన్ను ఎగవేసిన వారి వివరాలు సేకరించి..వారి నుంచి పన్ను మొత్తాన్ని రికవరీ చేయడం ద్వారా భారత ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచగలిగే బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.సందీప్ ఐఆర్‌ఎస్ అధికారిగా నిబద్ధత,అంకితభావంతో సందీప్ తన విధులను నిర్వహిస్తూ వస్తున్నారు.అదే సమయంలో గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఆయనకు సామాన్య జీవితం గడపాలని,పేద ప్రజలకు ఏదో ఒకటి చేయాలని..అలాగే వారి జీవితాల్లో వెలుగులు నింపడంతో పాటు..సామాన్య ప్రజల ఎదుగుదలకు తన వంతు ప్రయత్నం చేయాలన్నదే సందీప్ నిరంతర ఆలోచన.దీనిలో భాగంగా ఐఆర్‌ఎస్ అధికారి సందీప్ తెలంగాణలోని సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామాన్ని సందర్శించాడు.ఆ గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి..వారితో కలిసి ఒకరోజు పనిచేశాడు. దీనికోసం ఆయన ఎటువంటి వేతనం తీసుకోలేదు.సామాన్య ప్రజల కష్టాలను,బాధలను తెలుసుకోవడంతో పాటు..వారితో కలిసి పనిచేసిన అనుభూతిని పొందేందుకు సందీప్ ఉపాధి హామీ పనిచేశారు.అలాగే భోజన విరామ సమయంలో కూలీలతో కలిసి భోజనం చేశారు.పని సమయం అయిపోయిన తర్వాత ప్రభుత్వ పథకాలపై కూలీలకు అవగాహన కల్పించారు.మహిళలకు స్వయం ఉపాధి పథకాల గురించి వివరించారు.అంతేకాకుండా పనికి వచ్చిన 152 మంది కూలీలకు ఒకరోజు వేతనం రూ.200ను సందీప్ తన నెలవారీ జీతం,పొదుపు ఖాతా నుంచి చెల్లించారు.చివరిగా అందరితో కలిసి బతుకమ్మ ఆడారు.ఓ ఐఆర్‌ఎస్ అధికారి తమ మధ్యలోకి వచ్చి సామాన్య వ్యక్తిలా పనిచేయడం ద్వారా కూలీల్లో ఆత్మగౌరవం,భరోసా పెరగడంతో పాటు స్వయం ఉపాధి దిశగా వారంతా ఆలోచించేందుకు సందీప్ చేసిన కృషిని పలువురు ప్రశంసిస్తున్నారు.




# గద్వాల కోటలో గులాబీ గూడు ఖాళీ అవుతుందా?

మొదటి పేజీ తరువాయి...

అనుకోవాలి కానీ తన స్వార్థం కోసం అనుకోరాదనీ, నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేయాలంటే అధికార పార్టీ అవసరం తప్పనిసరి వుంటుందని స్థానికులు వెలువరుస్తున్నారు. పార్టీ మారే విషయంలో స్వంత ఆలోచనలకు తావు ఇవ్వకుండా నియోజకవర్గం లోని గత ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకొని నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. 2019అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన కృష్ణ మోహన్ రెడ్డి, అదే బిఆర్ఎస్ నుండి జెడ్పిటిసి గా గెలిచిన సరిత జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పి చైర్మన్ గా ఎన్నికైన మొదట్లో ఇద్దరు కలిసి ఏకాభిప్రాయాంతో పార్టీ అధిష్టానాన్ని మెప్పించి, ఒప్పించి పార్టీ కోసం, జిల్లా అభివృద్ధి కోసం పాటుపడిన కొంత కాలం తర్వాత ఇద్దరి మధ్య విబేదాలు చోటు చేసుకున్నాయి. దాని కారణంగానే ఛైర్మెన్ సరిత పార్టీ మారే పరిస్థితి వచ్చిందని అప్పట్లో టాక్. పార్టీ మారిన సరిత తనదైనా శైలిలో కార్యక్రమాలను నిర్వహించి, ప్రజలకు అందుబాటులో వుంటూ నియోజకవర్గ ప్రజలను ఆకట్టుకొని కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే గా పోటీచేసి స్వల్ప మెజార్టీతో ఓటమి పాలయింది. అదే ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అతి కష్టం మీద బయటపడి బిఆర్ఎస్ పార్టీని నమ్ముకొని వున్నారు. గత ఎన్నికల్లో బలా బలంగా జరిగిన పోటీలో ప్రజల మన్నన ఇద్దరు పొందారు అనడానికి స్వల్ప మెజార్టీ తేడానే ఉదాహరనగా చెప్పుకోవచ్చు. బౌష్యత్తులో ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరితే ఇద్దరి మధ్య గతంలో జరిగినట్లుగా విబేదాలకు, ఇగో లకు వెలుతారా కలిసి కట్టుగా పార్టీ అవునూత్యానికి, నియోజకవర్గం అభివృధికి పాటుపడుతారా అన్న ఆలోచనలు ప్రజలలో రికేత్తుతున్నాయి. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని సరిత సమక్షంలో ముందుగా కాంగ్రెస్ పార్టీలో చేరిన గద్వాల నియోజకవర్గ బీజేపీ, బిఆర్ ఎస్ ఇతర పార్టీల నాయకుల పరిస్థితి ఏంటి అని సరిత వర్గంలో మధనం మొదలైంది. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే కృషమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే గతంలో బిఆర్ఎస్ పార్టీలో వచ్చిన విభేదాలు ఇద్దరి మధ్య పునారావృత్తం కాకుండా వుంటే సక్యతగా ఇరువర్గాలు కలిసి అభివృద్ధి వైపు ముందుకు సాగుతారని నియోజకవర్గ ప్రముఖులు, ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

### ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన

# మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



షాద్ నగర్,జూన్ 17 (ప్రభాత ఉదయం):షాద్ నగర్ నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేశారు.త్యాగానికి సహానానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆ అల్లా ఆశీస్సులు ప్రతీ ఒక్కరికి పై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.




# బెంగాల్లో ఆగివున్న రైలును ఢీకొన్న గూడ్స్

కోల్‌కతా, జూన్ 17 (ప్రభాత ఉదయం): పశ్చిమ బెంగాల్లోని రంగపనీర్ స్టేషన్ సమీపంలో సోమవారం ఉదయం ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలును వెనుక నుంచి వేగంగా వచ్చిన గూడ్స్ రైలు ఢీకొట్టింది. దీంతో కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలు వెనుక మూడు బోగీలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులు మృతి చెందగా, 60 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సీల్దాకు వెళ్తున్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ సిలిగురి దాటిన తర్వాత రంగ్‌పనీర్ స్టేషన్ సమీపంలో ప్రమాదానికి గురైందని చెబుతున్నారు. ఈ ప్రమాదంలో రైలు వెనుక భాగంలో ఉన్న మూడు బోగీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో రెండు ప్రయాణీకుల బోగీలు, ఒక పార్శిల్ బోగీ దెబ్బతిన్నట్లు రైల్వేశాఖ నుంచి సమాచారం అందింది. ఈ ఘటనలో మరికొంత మంది గాయపడగా, క్షతగాత్రులను ఆసుపత్రులకు తీసుకెళ్లారు. రెస్క్యూ టీమ్‌లు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో ఆ ప్రాంతంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించి చీ వేదికగా ఓ పోస్ట్ చేశారు. డార్జిలింగ్ జిల్లాలోని ఫన్‌సిదేవా ప్రాంతంలో జరిగిన విషాద రైలు ప్రమాదం గురించి తెలుసుకుని షాక్ అయ్యానని తెలిపారు. కాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ నేపథ్యంలో వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు బృందాలు రెస్క్యూ, రికవరీ, వైద్య సహాయం కోసం స్థలానికి చేరుకున్నాయని, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారని వెల్లడించారు. వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు ప్రారంభించినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. కాంచన్‌జంగా ఉన్న అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు సైతం పట్టాలు తప్పాయి. ఘటనాస్థలి వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న రైలు బోగీలు చూస్తే ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో తెలుస్తోంది . ఈ ఘటనలో మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు భావిస్తున్నారు.రెండు రైళ్లు ఢీ కొట్టడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రూట్‌లో వెళ్లే పలు రైళ్లను అధికారులు దారి మళ్లించారు. మరికొన్నింటిని రద్దు చేశారు. మరోవైపు ఈ ఘటనపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. ఎన్ఎఫ్ఆర్ జోన్‌లో దురదృష్టకర ప్రమాదం జరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు చెప్పారు. రైల్వే, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

# రైలు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటన

### మృతుల కుటుంబాలకు 2లక్షల చొప్పున సాయం ప్రకటన

కోల్‌కతా, జూన్ 17 (ప్రభాత ఉదయం): పశ్చిమ బెంగాల్‌లో సోమవారం ఉదయాన్నే ఘోర రైలు ప్రమాదం జరిగింది. రెండు రైళ్లు ఢీ కొన్న ఘటనలో మృతుల సంఖ్య 15కి చేరింది. దాదాపు 60 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'డార్జిలింగ్‌లో జరిగిన రైలు ప్రమాదంలో పలువురు మరణించిన వార్త బాధ కలిగించింది.మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' అని రాష్ట్రపతి ఎక్స్‌లో పేర్కొన్నారు. రైలు ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ సైతం విచారం వ్యక్తం చేశారు. 'బెంగాల్‌లో జరిగిన రైలు ప్రమాదం బాధాకరం. బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి' అని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి 2 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గాయపడిన వారికి రూ.50వేలు ఇస్తామని పీఎంఓ తెలిపింది. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సెల్దాకు బయల్దేరిన కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలును న్యూజల్‌పాయ్ గుడి జంక్షన్ సమీపంలోని రంగపాని స్టేషన్ వద్దకు రాగానే అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు బోగీలు చెల్లాచెదురయ్యాయి. పరిస్థితిని సీఎం మమతా బెనర్జీ సమీక్షించారు. బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కాగా.. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఇంకా పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు.



# ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు



ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్



మాజీ హెూంమంత్రి మహమూద్ అలీ చేతులమీదుగా మెమోంటో అందుకుంటున్న సురేష్



స్టీఫెన్ రవీంద్ర చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న సురేష్

### ట్రాఫిక్ కానిస్టేబుల్ సహకారంతో సమయానికి పరీక్ష రాయడానికి వెళ్లిన యువతి విజయం సాధించాలని కోరుకున్న ముఖ్యమంత్రి

బుద్వేల్, జూన్17(ప్రభాత ఉదయం) : వాహనాల నియంత్రణ మాత్రమే తన డ్యూటీ అనుకోకుండా సాటి మనిషికి సహాయం చేయడం తన బాధ్యత అని భావించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్ కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. సురేష్ సహాయంతో సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకున్న యువతి విజయం సాధించాలని ఆమెకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని పల్లె చెరువు సమీపంలో గల మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలలో యుపిఎస్సి ప్రిలిమ్స్ పరీక్ష రాయడానికి ఆర్టీసీ బస్సులో వచ్చిన యువతి పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి ఆలస్యం అవుతుండటంతో గాబరపడుతుండగా రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ సురేష్ ఆమెను తన బైక్పై కూర్చోబెట్టుకొని సమయానికి పరీక్షా కేంద్రం వద్ద వదిలి పెట్టాడు . ఈ విషయంపై ప్రభాత ఉదయం లో కథనం రావడం పట్ల ముఖ్యమంత్రి స్పందించి ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్ కు అభినందనలు తెలియజేశారు.

**విధి నిర్వాహణలో చురుకుగా పనిచేసే సురేష్ :**

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన సురేష్ దొంగతనం కేసులలో నేరస్తులను పట్టుకోవడంలో దిట్ట. ఆయన పలు కేసులలో నేరస్తులను పట్టుకున్నందుకు అప్పటి హెూం మంత్రి మహమూద్ అలీ సురేష్ కు మెమెంటో తో సన్మానించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్లుగా పనిచేసిన వీసీ సజ్జనార్, స్టీఫెన్ రవీంద్ర లు కూడా సురేష్ ని సన్మానించి అభినందించారు.




వీసీ సజ్జనార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న సురేష్



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు తమ కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేస్తున్న భవానీ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు

## సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌కు భవానికాలనీ వాసులు వినతి

రాజేంద్రనగర్,జూన్17(ప్రభాత ఉదయం) భవానికాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ కాలనీవాసులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు.మైలార్ దేవులపల్లి లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యేని భవానికాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా భవాని కాలనీలో రోడ్లు,చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కన్వెన్షన్‌హాల్ నిర్మాణాన్ని పూర్తిచేయాలని కాలనీవాసులు ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లారు.ఏండ్ల కిందట వేసిన రోడ్లు పాడైపోయినాయని,కొత్త రోడ్లు వేయాలని సంవత్సరాల నుంచి సర్కిల్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు.తమ కాలనీపై దృష్టి సారించి వెంటనే తగిన నిధులను మంజూరు చేయించి రోడ్ల నిర్మాణ పనులను చేపట్టి సమస్యలను పరిష్కరించాలని కోరారు.స్పందించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...భవాని కాలనీ సమస్యలపై ఇప్పటికే ఎన్నోసార్లు సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. భవానికాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వెంటనే అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కాలనీకి కావాల్సిన రోడ్లు,అవసరమైన ప్రాంతంలో డ్రైనేజీ,కన్వెన్షన్‌హాల్ నిర్మాణానికి ప్రత్యేక నిధులు తీసుకొస్తానని కాలనీ ప్రజలకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో భవాని కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్

## ప్రభుత్వం గొప్పలు చెప్పడం కాదు నాణ్యమైన విద్యను అందించాలి

### ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్ వెంటనే విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయాలి

కూకట్‌పల్లి, జూన్ 17 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచినా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడాన్ని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్ తప్పుపట్టారు. విద్యా సంవత్సరం ప్రారంభమై తరగతులు నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫమైందన్నారు. కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలలో కళాశాలల యాజమాన్యలు ఫీజుల పేరిట లక్షల్లో వసూళ్లు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. విద్యకు పెద్దపీట వేస్తున్నాం అంటూ కాంగ్రెస్ నాయకులు గొప్ప ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప విద్యాశాఖకు ఒక మంత్రిని నియమించుకోవాలని సోయి ప్రభుత్వానికి లేదని వారు ఎద్దేవా చేశారు. కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో కుమ్మక్కైన విద్యాధికారులపై ప్రభుత్వం చర్యలూ తీసుకోవాలని పేర్కొన్నారు.



ఆలయ వార్షికోత్సవానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి ని ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

## కానాయపల్లి శ్రీకోటిలింగేశ్వరదత్త ఆలయ వార్షికోత్సవం ఘనంగా జరుపుకోవాలి: డాక్టర్ జి చిన్నారెడ్డి

### వార్షికోత్సవానికి ఆహ్వానిచ్చిన ఆలయ కమిటీ ప్రతినిధులు

కొత్తకోట, జూన్17(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి సుప్రసిద్ధమైన శ్రీకోటిలింగేశ్వరదత్త ఆలయ పదిహేడవ వార్షిక బ్రహ్మోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డిని ఆలయ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ జిన్నా రెడ్డి మాట్లాడుతూ... శ్రీకోటిలింగేశ్వరదత్త ఆలయ పదిహేడవ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆలయప్రధానకార్యదర్శి రుమాళ్ళశేఖర్ ఆలయ నిర్వాహకులు రుమాళ్ళజగధీశ్వర్,ఆలయ అర్చకులు అనిల్ స్వామి పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సి.పెంటయ్య లు పాల్గొన్నారు. శేరిలింగంపల్లి



బిజెపి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ను సన్మానిస్తున్న నాయకులు

## రవికుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసినా కుమార్ యాదవ్

కూకట్‌పల్లి, జూన్ 17 (ప్రభాత ఉదయం) చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో భారీ విజయం సాధించిన బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ రావడానికి కృషిచేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ మ్మెల్యే రవి కుమార్ యాదవ్ ని వారి కార్యాలయంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్నాథ్ యాదవ్ తో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గెలుపు కొరకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు. ఇదే ఉత్సాహంతో పనిచేస్తూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. అలాగే రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో కూడా ఇంతే రెట్టింపు ఉత్సాహంతో పని చేసి విజయం సాధిస్తామని అన్నారు.



ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## అల్లాపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలి

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

షాద్ నగర్,జూన్ 17 (ప్రభాత ఉదయం):త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్ ) పండుగ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ఈద్గా వద్ద బక్రీద్ పండగ పురస్కరించుకొని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర కాంగ్రెస్ శ్రేణులు తదితరులు ముస్లిం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్,అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు సోమవారం ఈ పండుగ జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.ప్రవక్తల అచంచలమైన దైవ భక్తి,త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు.జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా,దేవుని పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు.తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా స్థానిక మత పెద్దలు పిసిసి సభ్యులు మహమ్మద్ అలీ ఖాన్,బాబర్,మున్సిపల్ చైర్మన్ నరేందర్,మాజీ చైర్మన్ విశ్వం,మైనార్టీ నేత జమ్రుద్ ఖాన్,స్థానిక ఎస్టి నాయకులు రఘు,పట్టణ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి,తదితరులు మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపారు.

## పవిత్ర హృదయంతో కొనియాడుదాం బక్రీద్ పండుగను

### ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు: షాద్ నగర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు ఎర్రోళ్ల జగన్



షాద్నగర్ జూన్ 17 (ప్రభాత ఉదయం):షాద్ నగర్ నియోజకవర్గం లోని ముస్లిం సోదరులకు షాద్ నగర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు ఎర్రోళ్ల జగన్ బక్రీద్ పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.పవిత్రమైన హృదయంతో బక్రీద్ పండుగ ప్రజలందరికీ జీవితాలలో వెలుగులు నింపాలని,ఆ అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని పవిత్రమైన హృదయంతో ఆ దేవుని కొనియాడాలని అన్నారు.




## సమైక్యత, సమానత్వాన్ని సాధిద్దాం

### పాలమూరు కాంగ్రెస్ నేత ఏపీ మిథున్ రెడ్డి

### మహబూబ్ నగర్ లో బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

మహబూబ్ నగర్,జూన్ 17 (ప్రభాత ఉదయం):మానవుల్లో తాగ్యనిరతిని వ్యాపింప జేయడమే బక్రీద్ పండుగ ఉద్దేశం అని పాలమూరు కాంగ్రెస్ నేత ఏపీ మిథున్ రెడ్డి వివరించారు.మానవులు స్వార్థం,రాగద్వేషాలను వదిలిపెట్టాలని,త్యాగగుణం పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.బక్రీద్ పర్వదిన పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.మిథున్ రెడ్డితోపాటు సిడబ్ల్యుసి సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి తదితరులు ఉన్నారు.బక్రీద్ సందర్భంగా పేదలకు త్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.సమైక్యత, సమానత్వాన్ని సాధిద్దాం అని ఉద్ఘాటించారు.బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం న్యూగంజ్ లోని ఈద్గా వద్ద ముస్లిం సోదర,సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో స్థానిక శాసన సభ సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి,ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చందర్ రెడ్డి,మన్నె జీవన్ రెడ్డి,మైనారిటీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్,ఎన్ పీ వెంకటేశ్,షబ్బీర్ అహ్మద్,టౌన్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి,ఫయాజ్,సత్తూర్ చంద్ర కుమార్ గౌడ్ ఇతర సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## హసన్ నగర్ మజీద్ ఏ అక్బారీ ఈద్గాలో వేలాది మంది ముస్లింల ప్రార్థనలు



రాజేంద్రనగర్ సర్కిల్ హసన్ నగర్ ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిమ్ సోదరులు



ప్రార్థనలలో పాల్గొన్న శాసన మండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్



సయ్యద్ ముజమ్మిల్ అహ్మద్ కు శుభాకాంక్షలు తెలుపుతున్న స్నేహితులు

బుద్వేల్, జూన్ 17 (ప్రభాత ఉదయం): బక్రీద్ పండుగను పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ హసన్ నగర్ మజీద్ ఏ అక్బరీ ఈద్గాలో వేలాది మంది ముస్లిం సోదరులు సోమవారం ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనలలో శాసన మండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్ తో పాటు మజ్లీస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**శుభాకాంక్షలు తెలుపుకున్న నాయకులు :**

బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలకు, ముస్లిం సోదరులకు కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి, పి అర్చన జయప్రకాష్, ఎం. సంగీత గౌరీశంకర్ లు శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పండుగ ప్రజలు అందరికీ ప్రేమను పంచే పండుగని వివిధ పార్టీల నాయకులు నవాజుద్దీన్, మహ్మద్ మూర్తుజా అలీ, సయ్యద్ ముజామిల్ అహ్మద్, షేక్ నయీముద్దీన్ లో తెలిపారు.

# గద్వాల పట్టణంలో భక్తి శ్రద్ధలతో బక్రీద్

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



ముస్లింలను ఆ లింగం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న గద్వాల మున్సిపల్ చైర్మన్ కేశవ్



బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



బక్రీద్ పండుగ ఉత్సవాలలో ముస్లిం సోదరులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 17(ప్రభాత ఉదయం)త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్) పండుగను సోమవారం ముస్లీం సోదరులు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గద్వాల జిల్లాలో ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక పార్థనలు చేశారు. బక్రీద్ గురించి మత పెద్దలు వివరించారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ... భక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని గద్వాల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ అని, ప్రతీ పండగలోను గొప్ప ధార్మిక సందేశం, విశిష్టత నిబిడీకృతమై ఉ ంటుందన్నారు. బక్రీద్ సందర్భంగా పేదలకు త్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమైక్యత, సమానత్వాన్ని సాధిద్దాం అని ఉ ద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## నేటికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయని అసమర్థత ప్రభుత్వం

బాలికను అత్యాచారం,హత్య చేసిన నిందితుడికి కఠిన శిక్ష విధించాలి.

భాధిత కుటుంబంకు రూ.కోటి ఎక్స్గ్రేషియా చెల్లించాలి.

కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు

గద్వాల (ధరూర్),జూన్17(ప్రభాత ఉదయం) కాట్నపల్లి ఘటనపై నేటికీ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయలేని అసమర్థత ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ఆరోపించారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని రైస్ మిల్లు సమీపంలో ఆరేళ్ల బాలికపై అత్యాచారం అనంతరం హత్య చేసిన నిందితుడికి కఠిన శిక్ష విధించాలన్నారు. సోమవారం ఆయన ధరూర్ మండల పరిధిలోని చింత రేవుల చౌరస్తాలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడారు. కాట్నాపల్లి ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఘటన జరిగి నాలుగు రోజులైనా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ఘటనపై బాలల హక్కుల కమిషన్ సుమోటో కేసును నమోదు చేసినప్పుడే..రాష్ట్రంలో పాలన ఏవిధంగా ఉందో ప్రజలకు అర్థమైందన్నారు. ఘటనపై నేటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎందుకు మౌనం వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మౌనం విడాలన్నారు. నిర్భయ లాంటి చట్టాలను ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఘటనకు పాల్పడిన నిందితుడికి కఠిన శిక్షణ విధించాలన్నారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వము రూ.కోటి ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు. అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందజేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం చేయని పక్షంలో బాధ్యత కుటుంబం తరఫున పోరాటాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్, గద్వాల నియోజకవర్గ ఉపాధ్యక్షులు సవరన్న,మల్దకల్ మండల అధ్యక్షులు గోవిందు, ఉపాధ్యక్షులు రాజు పాల్గొన్నారు.



# త్యాగనిరతికి ప్రతీకగా బక్రీద్

## ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి షాద్ నగర్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు: మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ మైనార్టీ నేతల అలయ్ బలయ్

షాద్ నగర్,జూన్ 17(ప్రభాత ఉదయం):త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా షాద్ నగర్ బీఆర్ఎస్ నేత,మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు స్వయంగా తెలిపారు.స్థానిక మున్సిపల్ చైర్మన్ నరేందర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఎజాజ్ (అడ్డు),పల్లె శ్రీనివాస్ రెడ్డి,సుధీర్,చీపిరి రవి యాదవ్ తదితరులు ఎమ్మెల్సీ వెంట ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని కేసీఆర్ తెలిపారు.తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు.ఇంత పేదవాడైన తోటి సోదరుడికి పేదవాడికి తప్పకుండా తనకు కలిగినంతలో దానం చేస్తాడని మానవతా దృక్పథంతో ఆదుకుంటాడని తెలిపారు.సమాజంలో దైవభక్తి ఒక్కటే ప్రశాంతతను కలిగిస్తుందని మిగతా ఏ విషయాలు ఆధ్యాత్మికత ముందు చిన్నవేనని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో వ్యవహరించాలని అప్పుడే సమాజంలో శాంతి సామరస్యాలు ఉంటాయన్నారు.బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజలందరికీ ఆయన బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ టి యు నాయకులు వెంకటస్వామి

## ధరల సూచిని వెంటనే విడుదల చేసి కార్మికుల వేతనాలు పెంచాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 17(ప్రభాత ఉదయం)కేంద్ర కార్మిక శాఖ నెల నెల విడుదల చేయవలసిన ధరల సూచినీ వెంటనే విడుదల చేసి కార్మికుల వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ.వెంకటస్వామి ,వివి నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయు కార్యాలయంలో ఆఫీస్ బేరర్ సమావేశానికి నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ... గత 10 సంవత్సరాల బిజెపి పాలనలో పెట్రోల్ డీజిల్ వంటి నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని కానీ కార్మికుల ఆదాయం మాత్రం పెరగడం లేదని అన్నారు. పెరిగిన ద్రవ్యోల్బణానికి అనుగుణంగా శ్రమ జీవులు ఆహార ఖర్చులను తట్టుకోవడానికి ధరల సూచినీ విడుదల చేయడం దానిని బట్టి సంస్థల యాజమాన్యాలు కరువు భత్యం పెంచడం దశాబ్దాలుగా అమలులో ఉన్న చట్ట బద్ధ ప్రక్రియ అని దీని ద్వారా ఉద్యోగులు కార్మికులు వారి కుటుంబ సభ్యులు అవసరమైన పోషకాహారాన్ని తీసుకోవాలనేది ఈ ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం అని అన్నారు. కానీ ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం ధరల సూచి విడుదల చేయడం లేదని విమర్శించారు. ధరల సూచినీ విడుదల చెసి ఉంటే సూచిలో పేర్కొన్న వ్యత్యాసాన్ని బట్టి సంస్థల యాజమాన్యాలు వేతనాలు పెంపు ప్రక్రియ ఉంటుందని, కార్మికులను శ్రమ దోపిడి చేయడానికే ధరల సూచి విడుదల చేయడం లేదని విమర్శించారు ధరల సూచినీ తెలపకపోవడం ద్వారా పెట్టుబడి దారులకు లాభాలు కార్మికులకు కష్టాలను కల్పించడం కేంద్ర ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తూన్నదని విమర్శించారు. జిల్లా కేంద్రంలో ని వివిధ రకాల బట్టల షాప్లు, పెట్రోల్ బంకులు, పరిశ్రమలలో 8 గంటల పనిదినాలు అమలు జరపకుండ 12 గంటల పని దినాలు అమలు చేసి కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మికులను శ్రమ దోపిడి చేస్తున్నారని ధ్వజమెత్తారు. జిల్లా కార్మిక శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా పర్యటనలు జరిపి 8 గంటల పని దినాలు అమలు కోసం యాజమాన్యాలపై ఒత్తిడి తేవాలని, సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఏర్పడి 8 సంవత్సరాలు గడిచిన డిస్పెన్సరి హాస్పిటల్ ఏర్పాటుకు ఏటువంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా కార్మిక వర్గానికి ఇచ్చిన హామీల అమలు కోసం సీఐటీయూ నిరంతరం అండగా ఉండి పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఆఫీస్ బేరర్స్ ఉప్పేర్ నరసింహ, ఏమేలమ్మ, వెంకటేశ్వర్లు, గట్టన్న, తదితరులు పాల్గొన్నారు.



ముస్లిం సోదరులతో గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు మూలమల్ల యుగంధర్ రెడ్డి

## రామకృష్ణాపురంలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ జరుపుకున్న ముస్లిం సోదరులు

ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి

కొత్తకోట, జూన్ 17(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో ముస్లిం సోదరులు శ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు. సోమవారం గ్రామ చివరలో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బక్రీద్ పండుగ శుభ సందర్భంగా ముస్లిం సోదరులకు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మూలమల్ల యుగేందర్ రెడ్డి ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.



ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన జగదీశ్వర్ గౌడ్

## ముస్లింల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారు

ప్రజలందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి, జూన్ 17 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ ఈద్గా నందు నిర్వహించిన ప్రార్థనలో పాల్గొని ప్రజలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ స్వరాష్ట్రంలో పేద ముస్లింలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, అన్ని కులాలు, మతాలను సమానభావంతో చూస్తున్న సెక్యులర్ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ఏకే బాలరాజ, కృష్ణ ముదిరాజ్, వీరందేర్ గౌడ్, మహిపాల్ యాదవ్, మన్నెపల్లి సాంబశివరావు, కట్ల శేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్, పోచయ్య, నితిన్, లక్ష్మణ్, మునఫ్ ఖాన్, హమీద్, రహీం, హనీఫ్, ఖాజా, ముషారఫ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్న బెంగాలీ స్వర్ణకారుల ప్రతినిధులు

## బెంగాలీ స్వర్ణ శిల్పుల ఆధ్వర్యంలో చిన్నారులకు బుక్స్ పంపిణీ

చార్మినార్, జూన్17(ప్రభాత ఉదయం) బెంగాలీ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ బెంగాలీ స్వర్ణ శిల్పి వివేకానంద కాళీ మందిరం ప్రధాన కార్యదర్శి బరున్ రాణా తెలిపారు.కమిటీ సభ్యులతో కలిసి ఇటీవల శంషాబాద్‌లోని నర్కూడలోని దేవాలయంలోని నవజీవన అనాథ ఆశ్రమ చిన్నారులకు ఆహార పదార్థాలు, నోట్‌బుక్‌లు, పెన్నులు తదితరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు హేమంత్ దాస్, వైస్ ప్రెసిడెంట్ శంభునాథ్ రాయ్, జాయింట్ సెక్రటరీ సనత్ దాస్, కోశాధికారి సుబ్రతా దాస్ ఇతర సభ్యులు, ఆశ్రమ అధ్యక్షురాలు గీతా మిశ్రా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



గాయపడిన బిజెపి కార్యకర్త ను పరామర్శించిన ఆ పార్టీ నాయకులు

## గోవధను వెంటనే ఆపాలి.. గోవులను భక్షించే వాళ్ళను శిక్షించాలి

గోవులను రక్షించుకోవడం మనందరి బాధ్యత

బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్‌పల్లి, జూన్ 17 (ప్రభాత ఉదయం) మెదక్ లో గోవులను గోవదశాలకు అక్రమంగా రవాణా చేస్తున్న తరుణంలో అడ్డగించిన హిందువుల పై విచక్షణారహితంగా చేసిన దాడిలో తీవ్ర గాయాలపాలై మియాపూర్ పద్మావతి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బీజేవైఎం మెదక్ జిల్లా నాయకులు అరుణ్ ను, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ గోవులను భక్షించే వాళ్లనుశిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయం ఉన్న భారతదేశంలో గోవులను పూజించి రక్షించుకోవాలి గానీ గోవులను వధించి భుజించడం నేరమని అన్నారు. ఎన్నికల ముందు గోవులను రక్షిస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి గోవులను గోవదశాలలకు తరలించే వారి పైన ఎందుకు చర్యలు తీసుకోవట్లేదో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికి ఎంఐఎం పార్టీకి బయపడి ఎంఐఎం కనుసన్నల్లోనే నడుస్తుంది అన్నారు. వెంటనే హిందువులపై దాడి చేసిన దాడి చేసిన వారిని శిక్షించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.



కళాకారులను నానిస్తున్న జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

## కళాకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా ఆదుకోవాలి

కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్‌పల్లి, జూన్ 17 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ సౌజన్యంతో కూకట్ పల్లి రామాలయం వద్ద భారత్ వికాస్ పరిషత్ ట్రస్ట్ వేదిక నందు ఆదివారం శ్రీకృష్ణరాయబారం పద్య నాటకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తోట సత్యనారాయణ , శ్యామ్, పట్టేల మురళీధర్, కోడిదల శివకుమార్ నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను ఆహ్వానించి వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ పద్య నాటకాలు, నాటికలు, పురాతన కళలను వీక్షిస్తున్న సమయంలో తన చిన్ననాటి రోజులు గుర్తుకొచ్చాయని, ఇటువంటి నాటకాలు, నాటికలంటే చాలా ఇష్టమని, ఎల్లప్పుడూ కళాకారులను ప్రోత్సహిస్తానని అన్నారు. అదేవిధంగా కళాకారులను ప్రజలందరు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆర్థికంగా ఆదుకుని ప్రోత్సహించాలన్నారు. అనంతరం కళాకారులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినిడి ప్రసాద్, వాసుదేవరావు, అడబాల షణ్ముఖ, మోహన్ , రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.